
ఒకరికొకరు అవసరమని గుర్తించిన ఆ ఇద్దరూ దూరంగా బ్రతకడానికి కారణం?

# మళ్లీ ఎప్పుడో




"ట్రూ లవ్ ఈజ్ రేర్, బట్ ట్రూ ఫ్రెండ్‌షిప్ ఈజ్ స్టిల్ రేరర్'' అన్నాడో మహానుభావుడు.

''ఇంతకీ ఆ మహానుభావుడి పేరేంటో తెల్సా?'' అన్నాడు రమేష్.

''ప్చ్... నాకేం తెల్సు? అయినా అంతటి మహానుభావుడిని పట్టుకుని 'అన్నాడు' అంటారేంటి? స్నేహమంట స్నేహం తమిద్దరి మధ్యా ఉన్నది స్నేహమా?'' ఆఖరి మాట గొణుక్కుంటూ అంది సుచిత్ర.

''మరేం అనాలి? దేవుడు చూస్తాడు అంటాంగానీ చూస్తారు అనంగా. ఇదీ అలానే. ఇంతకీ ఈరోజు స్పెషల్స్ ఏం తెచ్చావ్?'' అన్నాడు రమేష్, సుచిత్ర చేతిలోని టిఫిన్ బాక్స్‌ని చేతిలోకి తీసుకుంటూ.

''ఏం లేవు. సాంబార్ తెచ్చా''

''ఏంటీ ఇంగువ సాంబారా? నేను తినను''

''కాదు, నాన్‌వెజ్ సాంబార్. అయినా నిన్ను ఇప్పుడు ఎవరు తినమన్నారు?''

''అబ్బా, నాన్‌వెజ్ సాంబారా, అయితే టిఫిన్ బాక్స్ ఎత్తుకుపోతా'' అతడు బాక్స్ తెరిచాడు.

''ఏంటీ ఓన్లీ లేడీ ఫింగర్స్ వేశావా?''


''ఆ మరేం మగాళ్ల ఫింగర్స్ ఈరోజుకి దొరకలా? ఇంతకీ మీ సుందరకాండ ఏమంటోంది?''

''ఏదో అంటుందిలే, బొత్తిగా చిన్నపిల్ల''

''ఏమంటుందో చెప్పక ఈ డొంకతిరుగుడు కబుర్లెందుకు?''

''ఎప్పుడూ ఆమెతోనే ఎందుకు మాట్లాడుతారు అని అడుగుతుంది''

''ఇంతకీ నువ్వేం చెప్పినట్టో?'' అంది మొహం తిప్పుకుంటూ.



''ఆ ఏవంటాను? ఏదో కొలీగ్ కదా మాట్లాడకపోతే బాగోదు, అన్నా, అంతేకదా!'' అన్నాడు. ఆమెను క్రీగంట చూస్తూ.

''ఆమె కంపెనీ నా ప్రాణం అని చెప్పొచ్చుకదా మొండిఘటం'' మనసులోనే గొణుక్కుంటూ ''చాలా బాగా చెప్పావు'' అంది గట్టిగా.

''పొగరుబోతు'' చిన్నబోయినట్లు మొహం పెట్టొచ్చుగా'' మనసులోనే అనుకుంటూ క్లాసుకు

వెళ్లిపోయాడు రమేష్.

ఆ సాయంత్రం ఇంటికి వెళ్లి వేనిటీ బాగ్ ఓపెన్ చేసిన సుచిత్రకు ఒక గ్రీటింగ్ కార్డు, దానితోపాటే వున్న క్యాడ్‌బరీస్ అమూల్ మిల్క్-బార్‌ని చూసింది.

అది చూడగానే సుచిత్ర గుండె ఒక్క క్షణం లయతప్పింది.

''ఏం మనిషో, ప్రేగా చేతికివ్వచ్చుగా'' అనుకుంటూ ఆనాటి సంఘటనని నెమరేసుకోసాగింది.

మర్నాటి క్లాసుకు లెసన్ ప్రిపేర్ చేయడానికి కెమిస్ట్రీ టెక్స్ట్ బుక్ తెరచిన రమేష్ చిన్నగా నవ్వుకుంటూ బ్రౌన్‌కలర్ కాగితాన్ని చేతిలోకి తీసుకున్నాడు.

''థేంక్యూ ఫర్ బోత్'' రాక్షసి, నోటితో చెప్తే సొమ్మేం పోతుంది?'' ఆ కాయితాన్ని అరచేతిలో ప్రేమగా ఆడిస్తూ తిరిగి పర్స్‌లో పెట్టేసుకున్నాడు. ఆ మర్నాటి లంచ్‌లో మొహాన్ని సీరియస్‌గా పెట్టుకుని నోట్స్ తిరగేస్తూ సుచిత్ర వంక చూడకుండా అడిగాడు రమేష్.

''గ్రీటింగ్స్ నచ్చిందా?''

''ఎందుకు నచ్చదు? నీ టేస్ట్ అద్భుతం'' అంది సుచిత్ర అతనివంకే చూస్తూ.

కలో, నిజమో అర్థంకాక అతను ఆమెవంక ఆరాధనగా చూశాడు.

''నువ్వు నన్ను సెలెక్ట్ చేసుకున్నప్పుడే నీ టేస్ట్ అద్భుతం అని తెలుస్తోంది'' అంది గట్టిగా నవ్వేస్తూ.

''ఇంతకీ నువ్వు నన్ను మెచ్చుకున్నట్టా! నిన్ను పొగుడుకున్నట్టా అర్థం కావడంలేదు''

''ఏదో ఓటి. పోనీ రెండూ అనుకో... ఇంతకీ నా కృతజ్ఞతలు అందాయా?''

''ఆ ... పుష్కలంగా?''

''ఇంతకీ అది నేనే రాశానని ఎలా పోల్చావు?'' అంది ఉత్సాహంగా. ముందుకు వంగి. అంతందంగా మనసు ఎవ్వరిది నువ్వే' అని అతడంటాడని ఆమె ఆశ.

''ఏముంది అందులో పోల్చుకోవడానికి? అంతా కొక్కిరి గీతలు నువ్వు తప్ప ఎవరు గీస్తారు?'' అతడు కొంటెగా నవ్వి బయటకు వెళ్లిపోయాడు.

''ఛ... దొంగమొహం. ఈ జన్మకు నువ్వు మారవు'' తిట్టుకుంటూ ఆమెకూడా బయటకు దారితీసింది.

★ ★ ★

''సుచిత్ర'' రిసీవర్ ఎత్తి చెప్పింది.

''బాగున్నారా?''

ఆ గొంతు వినగానే లిప్తపాటు కాలం ఆమె గుండె తలిరాకులా వణికింది.

''మీ... ను.... నువ్ రమేష్ కదూ?''

అతడు జవాబుగా నవ్వాడు.

''ఏంటీ పెద్ద గొప్ప? ఎవరో పరాయి మనిషితో మాట్లాడినట్టు ఆ మన్నింపులు, మర్యాదలు'' అప్రయత్నంగా ఆ గొంతులో ఎప్పటిమల్లే చనువు.

''నువ్వేం మారలా'' అన్నాడతడు.

''అబ్బా, చూడకుండానే గొంత వినే ఎలా చెప్తున్నావ్?''

''కోకిల లాంటి నీ గొంతు విని!'' అతడలా అంటాడని ఆమె ఊహ.

''నీ గొంతులో ఆ అథారిటీ, ఆ ఎగ్రసివ్‌నెస్ ఎక్కడికి పోతాయి'' అతడు కవ్వింపుగా నవ్వాడు.

''మరేం, నే గయ్యాళిదాన్నేగానీ ఇంతకీ నీ దర్శన భాగ్యం ఎప్పుడు నాయనా?''

''నువ్వే చెప్పు తల్లీ'' ఆమెను ఇమిటేట్ చేస్తూ మళ్లీ నవ్వాడతడు.

''రేపు ఉదయం నేను ఫ్రీ. కమ్ ఫర్ లంచ్''

''ఓకే''

★ ★ ★

ఆకాశపు ఆఖరి కొమ్మనుండి వెన్నెల పుష్పాల్ని

చెప్పాడు.

''మరింతకాలం నన్ను చూడకుండా ఎలా వున్నావ్?'' ఆమె కళ్లు దించుకుని అడిగింది మెల్లగా.

''నిన్ను ప్రతిరోజూ చూస్తున్నా''

''అవునా? ఎలా ఎక్కడ?'' అంది ఆశ్చర్యంగా.

''ఇదిగో ఇలా, ఇక్కడ'' అతడు ఆమె ఫోటో తీసి చూపించాడు.

''ఋష్... ఇది నీకెక్కడిది?'' ఆమె ముందుకు వంగింది.

''నీ ఫోటో చూస్తేనే నాకు భయం'' అన్నాడు టీజింగ్‌గా.

''అంత భయమయితే చూట్టాన్కి ఎందుకు వచ్చినట్టూ'' అంది వెనక్కి వాలి.

''నీకు తెలీదా! భయాలు రెండురకాలు''

''ఏంటీ?''

ఒకటో రకం భయం హద్దులు దాటదు. హద్దులు దాటేది రెండోరకం భయం''

''అంటే? నాకేం అర్థంకాలా''

''అంటే దేన్నయినా చూసి మనం భయపడ్డామనుకో వెంటనే దానికి దూరంగా వెళ్లిపోతాం. అవునా! అంటే అది ఒకటో రకం భయం. అదెప్పుడూ హద్దులు దాటదు. ఇకపోతే రెండో రకం. మనం దేన్నయినా చూసి తీవ్రంగా భయపడ్డామనుకో అప్పుడు మనకు తెలీకుండానే దానివైపు వెళ్తాం. మనసు, మనిషి అటువైపే వెళ్లిపోతాడు. ఇదిగో అచ్చం అలానే నేనుకూడా నిన్ను చూడడానికి వచ్చాను'' అన్నాడతడు అల్లరిగా.

''యూ... నువ్వుకూడా ఏం మారలా'' ఆమె చెక్కిళ్లపై చేతులాన్చి హాయిగా నవ్వుతూ అంది.

★ ★ ★

నీ లైఫ్ హేపీగా గడచిపోతుందన్నమాట'' అన్నాడతను సాయంత్రపు టీ సిప్‌చేస్తూ.

''ఆ... చాలా చాలా హేపీగా... అచ్చం ని జవితంలానే...'' అందామె అతని చూపుల్ని తప్పించుకుంటూ.

''అవునా?''

''అవును. బయలాజికల్ నీడ్సన్నీ తీరిపోతున్నాయి ఏ చీకూ చింతా లేకుండా''

''నిజం. నాకూ అంతే. కానీ తీరనిదల్లా సైకలాజికల్ నీడ్! నా మనసుకో తోడు! అందుకే అప్పుడప్పుడు నీ అనుమతితో ఇలా వస్తా'' ఆమె కళ్లల్లో సన్నటి నీటి తెర.

కాలానికున్న శక్తి ఇంక దేనికీ లేదు'' అన్నాడతడు లేచి నుంచుని.

''మళ్లీ ఎప్పుడో?'' అందామె విచారస్వరంతో.

''టైమ్ నోస్'' అన్నాడతడు గేటుదాటుతూ.

